

## జిల్లా బీజేపీ నాయకునికి అరుదైన అవకాశం

- పార్లమెంట్ స్టడీ టూర్ కి ఎంపికైన జీవి రెడ్డి

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 31 గురువారం సంపుటి : 29 సంచిక : 175

# ఆగని రేషన్ బియ్యం అక్రమ రవాణా



- పౌరసరఫరాల శాఖకు ధీటుగా స్మగ్లింగ్ వ్యవస్థ
- గత నెల నుండి మిల్లర్ చెల్లించే ధర తగ్గింపు
- అసంతృప్తి లో ఏజెంట్లు

( అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ వెంటాడి వేటాడి దొంగ బియ్యం లారీలను పట్టుకున్నారు. అక్రమ బియ్యం మాఫియా పై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. మండలాల్లో రెవెన్యూ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిరంతరం నిఘా ఉంచుతారని స్పష్టం చేశారు. అయినా సరే జిల్లా లోని కంభం కేంద్రం గా అక్రమ బియ్యం మాఫియా చెలరేగిపోతుంది. కేసులు నమోదు అవుతున్నా, అధికార పార్టీ నాయకుల అండదండలతో బియ్యం మాఫియా ప్రత్యేక కోటరీని ఏర్పాటు చేసుకుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ కు ధీటుగా, ఇంకా చెప్పాలంటే అంతకు మించి ఈ మాఫియా పటిష్టమైన రవాణా వ్యవస్థను నిర్వహిస్తోంది.

### ఇంతకీ ఇక్కడ ఏం జరుగుతుంది అంటే...

వారు వీరయ్యారు. వీరు వారయ్యారు. స్థానాలు కదిలాయి. అధికారాలు చేతులు మారాయి. అయినా పేదోడి బియ్యంతో సాగుతున్న చీకటి వ్యాపారం ఆగలేదు. సహకారం అందిస్తున్న నియంత్రణ వ్యవస్థల పనితీరులో వెంట్రుక వాసి మార్పు లేదు. అక్రమాల నిర్వాహకులూ మారలేదు. పేదల ఆకలి మాటున పెద్దల భోజ్యం మరింత పటిష్టంగా సాగిపోతోంది.

2లో

### కొల్లకొడుతున్న కోట్లు..,

పేదల ఆకలి తీర్చే పేరుతో ప్రభుత్వం రేషన్ బియ్యం ఉచితంగా పంపిణి చేస్తోంది. ఇందుకు కోట్ల రూపాయలు వ్యయం చేస్తోంది. ఒక్క గిద్దలూరు నియోజకవర్గంలోని అర్థవీడు, బెస్తవారిపేట,కంభం మండలాలకే నెలకు సుమారు రూ. 2.58 కోట్లు ఖర్చు చేస్తోంది. సంవత్సరానికి ఈ మూడు మండలాలకే సుమారు రూ. 31కోట్లు వ్యయం చేస్తోంది. సుమారు 5.73 లక్షల మంది పేదల పేరుతో ఈ ఖర్చు పెడుతుంది. ఫలితం పేదల ఆకలి తీర్చే పేరుతో చేసిన ఖర్చు వ్యవస్థలు నియంత్రించ గల పెద్దలకు భోజ్యంగా మారింది. ప్రభుత్వ వ్యయంలో దాదాపు 77 శాతం సొమ్మును అడ్డదారిలో పెద్దలు లబ్ది పొందుతున్నారు. అంటే ఏటా పీడీఎస్ బియ్యం చీకటి వ్యాపారం ద్వారా సుమారు రూ. 24.7 కోట్లు ప్రభుత్వ వ్యయం నుండి తమ భోషాణాల్లో వేసుకుంటున్నారని అంచనా. ఈ బియ్యాన్ని అదనపు రేటుకు అమ్ముకుంటే మిగిలేది అదనం.

### జాగీర్లుగా మార్చుకొని మరీ దోపిడీ

బియ్యం సేకరించి, లబ్దిదారుకు పంపిణి చేసే వరకు ప్రభుత్వం అంచలంచలుగా వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. ఇదే విధంగా బియ్యం మాఫియా రివర్స్ వ్యవస్థను జాగీర్లుగా సృష్టించుకుంది ప్రభుత్వం ఎఫ్ సి ఐ ద్వారా బియ్యం సేకరిస్తే... రివర్స్ లో మాఫియా వేలం పాట పెట్టి అందులో నెగ్గిన వారికి మండలాన్ని జాగీర్ గా అప్పగించింది. ఈ జాగీర్దార్లు నెలకు రూ. 1.20 లక్షలు(అర్థవీడు), రూ. 1.40 లక్షలు చొప్పున( బెస్తవారిపేట, కంభం) మాఫియాకు పర్మిట్ ఇచ్చిన వారికి చెల్లించాలని సమాచారం. ఇలా వీరు ఏడాదికి రూ. 48 లక్షలు అనధికార పర్మిట్ ఇచ్చిన వారికి చెల్లించాలి. దీనికి తోడు మిల్లర్ ప్రతి నెల రూ. 15 లక్షలు జమ చేయాలి. బియ్యం పంపిణీకి ప్రభుత్వం కంభంలో స్టాక్ పాయింటును ఏర్పాటు చేస్తే.. బియ్యం చీకటి ఎక్స్ పోర్ట్ కు మాఫియా బేస్తవారిపేటలో

## ప్రభుత్వ రాయితీలను రైతులు, డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 30): ప్రభుత్వ రాయితీలను, పథకాలను రైతులు, డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలనీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని దరిమడుగు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పంటల పిచికారి యంత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల

2లో

## కూటమి ప్రభుత్వ మోసాలను ప్రతి ఇంటికి తెలియజేయాలి






- బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

అగ్ని న్యూస్,మార్కాపురం (జులై. 30): పట్టణం లోని వైయస్సార్సీపీ కార్యాలయంలో బుధవారం తర్లుపాడు మండలానికి సంబంధించిన బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి ఇంటికీ వెళ్లి తెలియజేయాలి అని, చంద్రబాబు మేనిఫెస్టో

2లో

## జిల్లా బీజేపీ నాయకునికి అరుదైన అవకాశం

మొదటి పేజీ తరువాయి ...

అగ్ని న్యూస్,పెద్దారవీడు (జులై 30): దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ సెషన్స్ జరుగుతున్న నేపథ్యంలో ఆగస్టు ఒకటవ తేదీన పార్లమెంట్ స్టడీ టూర్ కి రాష్ట్రం నుంచి 9 మందిని ఎన్నిక చేశారు. వీరిలో  పెద్దారవీడు మండలం గొబ్బూరు వాసి జీవి రెడ్డి కి అవకాశం దక్కింది. ప్రస్తుతం వీరు భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గా, ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇతను చేస్తున్న సాఫ్ట్వేర్ జాబ్ ని వదిలేసి భారతీయ జనతా పార్టీలో చేరి నమ్మిన సిద్ధాంతం కోసం గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సమస్యల మీద పోరాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కష్టపడుతున్న వ్యక్తికి ఇలాంటి గౌరవం దక్కడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భం గా జీవి రెడ్డి మాట్లాడుతూ  బి జే పై యం జాతీయ అధ్యక్షులు తేజస్వి సూర్య  సారధ్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పార్లమెంట్ స్టడీ టూర్ కి నన్ను ఎంపిక చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి,రాష్ట్ర సంఘటనా మంత్రి నూకల మధుకర్ కి, నన్ను వెన్ను తట్టి ముందుకు నడిపించే మా అన్న బీజేవైఎం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత్ కృష్ణారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



### – ఎయంసీ చైర్మన్ భూపాల్ రెడ్డి

అగ్నిన్యూస్,కంభం(జులై30): ఆగస్ట్ 4 న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆశీస్సులతో కంభం మార్కెట్ యార్డ్ ఆవరణలో చైర్మన్ గా తాను, అలాగే మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయబోతున్నామనీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, మంత్రి గొట్టిపాటి రవి కుమార్, జిల్లా శాసనసభ్యులు  పాల్గొంటారని, కావున ఈ కార్యక్రమంలో మీరందరూ పాల్గొని మీ అందరి ఆశీస్సులు తెలియజేయాలని ఆయన కోరారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# ఆగని రేషన్ బియ్యం అక్రమ రవాణా

మొదటి పేజీ తరువాయి ...

పాయింట్ ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తుంది. పౌర సరఫరాల శాఖ డీలర్లను నియమిస్తే.. మాఫియా జాగీర్ దార్ల కింద ఏజెంట్లను పెట్టింది. కేజీల లెక్కన  కమీషన్ చెల్లిస్తోంది. బియ్యం సేకరణ నుండి పంపిణీ వరకు పౌర సరఫరాలశాఖ అధికారులకు జీతం చెల్లిస్తే... తమ చీకటి వ్యాపారం బాహాటంగా సాగడానికి..కీలక అధికారులకు గీతం పాడుతుంది. రేషన్ బియ్యాన్ని గోడౌన్ నుండి డీలర్ కు,అక్కడి నుండి లబ్ధిదారుకు చేరాలనేది పౌర సరఫరాల శాఖ నియమం. వేలం పాడిన మండల జాగీర్ దార్ అనుమతితోనే గ్రామాల్లో బియ్యం సమీకరించాలని మాఫియా చట్టం చేసి కఠినంగా అమలు చేస్తోంది.  ఇలా ప్రభుత్వ వ్యవస్థకు సమాంతరంగా చీకటి వ్యాపారాన్ని మాఫియా రన్ చేయడంపై  పవర్ నుండి పట్టింపు రావడం లేదు. మౌనమే పాటిస్తోంది. ఇది దేనికి సంకేతం.? పేదల ఆకలి తీర్చే రాజ్యాంగ మానవీయ ఆశయానికి నిదర్శనమా? లేక కడుపులు మాడ్చే కర్కశపు ఆలోచనలకు తార్కాణమా?  అన్నవి తేలాల్సిన ప్రశ్నలు.

### చీకటి వ్యాపారంలో చిటపట..

విశ్వసనీయ  సమాచారం మేరకు.. చట్ట వ్యతిరేకంగా గ్రామాల్లో సమీకరించిన బియ్యానికి కిలోకు రూ. 17లు వేలం దక్కించుకున్న ఏజెంటుకు మిల్లర్ చెల్లిస్తాడు. ఈ మండల ఏజెంటు గ్రామాల్లో తను నియమించిన వారికి కిలోకు రూ. 15లు చెల్లిస్తాడట. అయితే ఈ ధరలో జూలై నుండి మిల్లర్ రెండు రూపాయలు కోత పెట్టారు. అంటే రూ. 17 కు బదులు రూ. 15 చేశారు. దీంతో మండల ఏజెంట్ తన ఏజెంట్లకు  మూడు రూపాయలు కోతేసి రూ. 12 లు ఇస్తున్నాడట. దీంతో గ్రామీణ ఏజంట్లు అసంతృప్తితో వున్నారట. అక్రమ వ్యాపారంలో కోట్లు గడిస్తున్న మిల్లర్లు మరింత దోపిడీకి సిండికేట్ అయ్యారట.

## ప్రభుత్వ రాయితీలను రైతులు, డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి ...

నారాయణరెడ్డి పాల్గొని డ్రోన్ పిచికారి యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబం నుంచి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రైతు కష్టాలు ఏంటో తెలుసుకొని ఒక ఎకరాకు మామూలుగా పురుగు ముందు పిచికారి చేయాలంటే దాదాపు రోజు సమయం పడుతుందని, అదే పనిని డ్రోన్ నిమిషాలలో పూర్తి చేస్తుందని తెలిపారు.తద్వారా రైతులకు శ్రమ తగ్గుతుందని అధిక దిగుబడులకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ డ్రోన్ల ద్వారా వందలాది నిరుద్యోగుల సమస్య కూడా తీరుతుందని వారికి ఉపాధి కూడా లభిస్తుందని అన్నారు. ఆగస్టు రెండున అన్నదాత సుఖీభవ పథకం ద్వారా దాదాపు 46 లక్షల మంది రైతులకు సంవత్సరానికి ?20,000 గాను మొదటి విడతగా వారి అకౌంట్లో ?7,000 నిధులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు, యువ నాయకులు నారా లోకేష్ కు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.అనంతరం మండలంలోని దరిమడుగు గ్రామంలో ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు రాయితీ తో అందిస్తున్న కూరగాయల విత్తనాలను మహిళలకు పంపిణీ చేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహిళలు తమ ఇంటి పరిసరాల వద్ద కూరగాయలు విత్తనాలను నాటు కొని వాటి నుండి వచ్చే కూరగాయలను ఇంట్లోకి వాడుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. ఇంటి పరిసరాలలో రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి వనరులు, ఎరువుల వాడకం ద్వారా పండిన కూరగాయలను తమ ఇంటి అవసరాలకు ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. మార్కాపురం వెలుగు ఏపిఎం మాట్లాడుతూ మార్కాపురం మండలంలో డ్వాక్రా గ్రూపులో ఉన్న ప్రతి మహిళ తమ ఇంటి పరిసరాలలో కూరగాయల విత్తనాలు నాటు కొని తద్వారా వచ్చిన కూరగాయలను ఇంట్లోకి వినియోగించుకోవాలని తెలిపారు. మండలంలో మొత్తం 1270 కూరగాయల ప్యాకెట్లు డ్వాక్రా మహిళలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కూరగాయల ప్యాకెట్ లో మొత్తం తోటకూర, పాలకూర, గోంగూర, బెండ, బీర, సొర, కాకర, గోరుచిక్కుడు, చెట్టు చిక్కుడు, టమోటా మునగ మొత్తం 11 రకాల కూరగాయల విత్తనాలు ఉంటాయనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ బాలాజీ నాయక్, ఏఓ బుజ్జి బాయి, హెచ్ ఓ రమేష్,  టిడిపి నాయకులు జవాజి రామానుజుల రెడ్డి, కాకర్ల శ్రీనివాసులు,  సీసీ నాగయ్య, వివో ఏ కాసింబి, రైతులు, డ్వాక్రా మహిళలు,  గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ మోసాలను  ప్రతి ఇంటికి తెలియజేయాలి

మొదటి పేజీ తరువాయి ...

రీసైక్లింగ్ కార్యక్రమన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలనికోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మీ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాస్ రెడ్డి,సర్పంచులు , ఎంపీటీసీ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

## ఉన్నత చదువులు చదివి ప్రయోజకులుగా మెలగాలి




పాఠశాల విద్యార్థులతో ముఖాముఖిలో ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై30):మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో అవసరమైన తాగునీటి వసతి, లైబ్రరీ, పాఠశాలకు రోడ్డును మంజూరు చేయిస్తామని ఎరిక్షన్ బాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దుగ్గెంపూడి కొండారెడ్డి,మండల విద్యాశాఖ అధికారి. 2 సుబ్రహ్మణ్యం, పాఠశాల సిబ్బంది,టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుమ్మ వారి పెళ్లి వేడుకల్లో ఎమ్మెల్యే కందుల





అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 30): మండలం లోని దరిమడుగు గ్రామంలో బుధవారం జరిగిన గుమ్మ వారి పెళ్లి వేడుకల్లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల శ్రీనివాసులు, టిడిపి నాయకులు శాసనాల వీరబ్రహ్మం, మాజీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్,అగ్ని పత్రిక ఎడిటర్ కె. రామకృష్ణ, టిడిపి గ్రామ అధ్యక్షులు జవ్వాజి వెంకట రామానుజుల రెడ్డి , ముదిరెడ్డి అశోక్ రెడ్డి,యల్లావుల కాశయ్య, మల్లికార్జున్ రెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు

## చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,పెద్దారవీడు (జులై 30): మండలంలోని ఓబులెక్కపల్లి గ్రామంలోని తీగలేరు వాగుపై నామ్ ఫౌండేషన్ సహకారంతో కోటి రూపాయల విలువతో చెక్ డ్యామ్ ఏర్పాటుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈ చెక్ డ్యామ్ నీటి నిల్వ ద్వారా ఎంతో ఉపయోగ కరమైనదని తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వారికి ఎరిక్షన్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దుగ్గంపూడి కొండారెడ్డి, అధికారులు, ఫౌండేషన్ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పంట నమోదు, పంటల బీమాను రైతులే చేయించుకోవాలి




### వ్యవసాయ అధికారి సంగమేశ్వర రెడ్డి

అగ్నిన్యూస్,త్రిపురాంతకం(జూలై 30): పంట వేసిన రైతులు పంట నమోదు చేసుకొని,ఇన్సూరెన్స్ చేయించుకోవాలని వ్యవసాయ అధికారి సంగమేశ్వర రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని మిరియంపల్లి, కంకణాల పల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. వరి పంట వేసే రైతులకు వ్యవసాయ శాఖ నుండి ధాన్యము,విత్తనాలను సబ్సిడీ రూపంలో అందజేస్తామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకంలో బ్యాంకుకు ఆధార్ లింకు అవని వారు ఉంటే రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లు చూసుకొని ఆధార్ లింకు అవ్వకపోతే చేయించుకోవాలని సూచించారు. ప్రత్తి పంటను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బ్రహ్మయ్య, రమేష్, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మల్లవరం లో సు పరిపాలనలో తొలి అడుగు





అగ్ని న్యూస్,పెద్దారవీడు (జులై 30): మండలంలోని మల్లవరం గ్రామంలో సు పరిపాలనలో తొలి అడుగు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు  పాల్గొన్నారు. సు పరిపాలనలో భాగంగా ఏడాది పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి.. మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు చంద్రగుంట్ల నాగేశ్వరావు, జిల్లా సాంస్కృత విభాగం అధ్యక్షులు వెన్నా బోడి రెడ్డి, వెన్నా మల్లారెడ్డి, జిల్లా ఐటీడీపీ అధ్యక్షులు నక్కా శ్రీను,  సర్పంచ్ ఆకుమల్ల శ్రీనివాస్ రెడ్డి, కొండారెడ్డి, మల్లారెడ్డి కొండారెడ్డి, వెంగల్ రెడ్డి, వెన్నా వెంకరెడ్డి, సుబ్బరామిరెడ్డి,  కొనంగి పాలంకయ్య, నాసర్ రెడ్డి, తిరుమలరెడ్డి వెంకట రెడ్డి, సుబ్బారెడ్డి, చిన్న శేషయ్య, అనేకలా శ్రీనివాస్ రెడ్డి, కోటిరెడ్డి,  కుర్రా శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పర్యటనను విజయవంతం చేయండి



- అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై30): ఆగస్టు 7న  బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎల్ వ రాధవ్  ఆధ్వర్యంలో ఒంగోలులో సారథ్యం పేరుతో జరుగుతున్న శోభాయాత్ర, బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పీ వీ కృష్ణారావు కోరారు. బుధవారం స్థానిక బీజేపీ కార్యాలయం లో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడారు. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుండి వందలాది మంది కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షులు మొట్టమొదటి సారిగా వస్తున్న ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సాధారణ కార్యకర్త అత్యున్నత పదవులు  అధిరోహించవచ్చుని, అది బిజెపిలో సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో షేక్ షబానా, మద్దెల లక్ష్మి, డాక్టర్ కిరణ్, ఎం చెన్నయ్య,ఎస్ ప్రవీణ్, శ్రీనివాస్ చౌదరి, గుమ్మ రఘు, జి సతీష్, ఏ సుబ్బారావు, సుజాత, నారాయణమ్మ పాల్గొన్నారు.

## భయయపెట్టాలని చూస్తే భయపడే రకం కాదు





- హామీలు ఇచ్చి ఆపై మోసం ఘనత చంద్రబాబుదే
- కార్యకర్తల విస్తృత సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి, జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ

అగ్ని న్యూస్, దర్శి (జూలై 30): ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన అనంతరం రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందనీ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్శి యంఎల్ఏ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం కురిచేడు లోని గుంటక నాసర్ రెడ్డి కళ్యాణ మంటపం నందు కురిచేడు మండల స్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బూచేపల్లి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మోసం చేయడంలో గ్యారంటీ కచ్చితమని, తల్లికి వందనం పేరు చెప్పి విద్యార్థులను మోసం చేశాడని, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు ఇస్తామని యువకులను, ఆడబిడ్డ నిధి పేరుతో మహిళలను, అలాగే రైతులను పూర్తిగా మోసం చేశాడని విమర్శించారు. ఈవీయం లతో అదికారం చేపట్టి దొరికినకాడికి దోచుకుంటున్నట్లు వివరించారు. కూటమి ఏడాది పాలనతో ఎంతో మోసపోయామని కార్యకర్తలందరు గ్రామం గ్రామంలో తెలియజేయాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో ప్రజల నుంచి వస్తున్న ఆధరణ సూచి భరించలేక కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని దుయ్యబట్టారు. కార్యకర్తల కోసం బూచేపల్లి కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

### భయపెట్టాలని చూస్తే బూచేపల్లి కుటుంబం భయపడదు

- జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ

కార్యకర్తలను, బూచేపల్లి కుటుంబాన్ని భయపెట్టాలని చూస్తే భయపడరని జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. కార్యకర్తలు ఫ్లెక్సీలు కట్టకుండా ఆపాలని చూస్తే బూచేపల్లి కుటుంబం భయపడదని తెలిపారు. మహిళా కార్యకర్తలను కూడా వేదింపులకు గురిచేస్తున్నారని మహిళలను మోసం చేసిన ఏ ప్రభుత్వం నిలబడదని అన్నారు 2029 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటి నుంచే ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందామని ప్రకాశం జిల్లాలో అన్ని నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగుర వేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం బాబు షూరిటీ మోసం గ్యారంటీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు యన్నాబత్తుల వెంకటసుబ్బయ్య, సర్పంచ్ కృష్ణయ్య, కాసు భాస్కర్ రెడ్డి,యంపిటీసిలు కానాల శివారెడ్డి,బుల్లం వెంకట నర్సయ్య,అన్నెం అరుణా, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి షేక్ సైదా, రాష్ట్ర క్రిష్టియన్ సెల్ కార్యదర్శి గుంటూ పోలయ్య,జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు జి దేవప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షులు ఏసుదాసు, జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, నియోజకవర్గ ఇంటలెక్చ్ వల్ వింగ్ అధ్యక్షులు వీరగంధం కోటయ్య, పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు మేరువ సుబ్బారెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు పెండేల సాంబశివరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఊట్ల వెంకటేశ్వర్లు,పోతిరెడ్డి నాగిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు సారెడ్డి నాగిరెడ్డి,అంకె గోపాలకృష్ణ రైతు విభాగం అధ్యక్షులు ముసిరిక యోగి రెడ్డి,వాలంటరీవింగ్ అధ్యక్షులు షేక్ హుస్సేన్, వికలాంగుల వింగ్ అధ్యక్షులు మాచవరపు ఏసురత్నం మహిళా అధ్యక్షురాలు మూలే నాగమణి,అంగన్వాడీ వింగ్ అధ్యక్షురాలు గోపవరపు శ్రీలక్ష్మి, సోషల్ మీడియా అధ్యక్షులు కోలా సంతోష్ కుమార్, క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు యం స్టాలిన్ పాల్, ప్రచార కమిటీ అధ్యక్షులు ఇందూరి సుబ్బారెడ్డి, మండల పంచాయతీ వింగ్ అధ్యక్షులు గొట్టిపాటి రాములు, మాజీ ఏయంసి వైస్ చైర్మన్ కండే గంగయ్య యాదవ్, నాయకులు నుసుం ప్రతాప్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే  only soft copy

# ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు




- నేటి లోగా వాహనాల త్రైమాసిక పన్ను చెల్లించాలి
- ఆర్టీవో చందన

అగ్ని న్యూస్,మార్కాపురం (జూలై 30): జూలై 31 లోగా వాహనాల త్రైమాసిక పన్ను చెల్లించాలని ఆర్టీవో చందన హెచ్చరించారు. బుధవారం ఆర్టీవో కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆర్టీవో మాట్లాడుతూ జూలై 31 లోగా త్రైమాసిక పన్ను చెల్లించని వాహనాలను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినియోగంలో లేని వాహనాలను వెబ్సైట్ లో నమోదు చేస్తే పెనాల్టీ తప్పిస్తారని తెలిపారు. రోడ్ సేఫ్టీపై ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు. స్కూల్ బస్సులకు ఫిట్నెస్, లైసెన్స్ తప్పనిసరి అని, ఫిట్‌నెస్ లేని 95 బస్సులపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. 15 ఏళ్ల వయస్సు పైబడిన వాహనాలను విద్యార్థుల రవాణా కు వాడరాదని హెచ్చరించారు. విలేకరుల సమావేశం లో ఎంవిఐ మాధవరావు పాల్గొన్నారు

స్థాపితం : 2001
శ్రీ విద్య కోచింగ్ సెంటర్
బ్రాంచ్ -1: ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన
బ్రాంచ్ -2 : ఐడియల్ కాలేజి బజార్, మార్కాపురం
నవోదయ కోచింగ్
6వ తరగతి ప్రవేశం కొరకు శిక్షణ ఇవ్వబడును
ఆన్‌లైన్ అప్లికేషన్ రిజిస్ట్రేషన్ చివరి తేది : 29 జులై 2025
పరీక్ష తేది : 13 డిసెంబర్ 2025
క్లాసులు ప్రారంభం
అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ వసతి కలదు
DIRECTOR : Ch.Sreedhar, M.A.,B.Ed
Cell : 94407 07022

SR INFRA
ANANDINI APARTMENTS
గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి
3BHK & 2BHK FLATS FOR SALE
Lakshmi Chennakesava Nagar,
Opp. Eswaramma Temple,
SBI Main Branch Backside, MARKAPUR.
CALL NOW
PERAM SURESH 83283 67911
RAMADUGU RAMESH 94402 48470
YELUGURI PRASAD 99859 70863



ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## శ్రీ చైతన్య స్కూల్ లో విద్యార్థి నాయకుల ఎన్నికలు










అగ్నిన్యూస్,మార్కాపురం(జులై30): స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో బుధవారం విద్యార్థుల లో నాయకత్వ లక్షణాలు పెంపొందించే దిశగా విద్యార్థి ప్రతినిధుల ఎంపిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ఎస్ఐ సైదు బాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది కేవలం పాఠ్య గ్రంథాల కే పరిమితం అయ్యేది కాదని నిజమైన విద్యా నాయకత్వం బాధ్యత నైతిక విలువలు నేర్పించాలని తెలిపారు. ఎన్నికల ద్వారా మీరు నాయకులుగా మారుతున్న సమయంలో మీరు తీసుకునే ప్రతి నిర్ణయం మీరు ప్రాతినిధ్యం వహించే తరగతి కి మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు ఏ ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదవ తరగతి విద్యార్థులు హెడ్ బాయ్, హెడ్ గర్ల్ గా ఎంపికవగా 8వ తరగతి విద్యార్థులు డిప్యూటీ హెడ్ బాయ్‌డిప్యూటీ హెడ్ గర్ల్ గా బాధ్యతలు స్వీకరించారు. ఎంపికైన ప్రతినిధులు పాఠశాల జెండా ముందు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తగిన క్రమశిక్షణ, సేవాభావం, మార్గ నిర్దేశక లక్షణాలు అవలంబించాలని తమ బాధ్యతను గుర్తించి తగిన విధంగా ప్రవర్తించాలని ప్రిన్సిపల్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, ఆర్ ఐ సురేందర్ ,కోఆర్డినేటర్ వీరాంజనేయులు,డీన్ శ్రీనివాసులు, ఏవో కృష్ణారెడ్డి లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## స్వయం సహాయక సంఘాల మహిళలకు స్థిరమైన ఉపాధి





### - జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ

అగ్ని న్యూస్,ఒంగోలు (జూలై 30): స్వయం సహాయక సంఘాల మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించే లక్ష్యంతో సూక్ష్మ రుణ ప్రణాళిక (మైక్రో క్రెడిట్ ప్లాన్), ఏసిఎల్‌పి పథకాలు అమలు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఏతమీమ్ అన్సారియ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అన్సారియా, డిఆర్డి ఏ, వ్యవసాయ, పశు సంవర్ధక, సెరికల్చర్, చేనేత మరియు జౌళి శాఖ, పరిశ్రమలు, ఉద్యాన శాఖ, ఎల్ డి ఎం తదితర శాఖల అధికారులతో సమావేశమై స్వయం సహాయక సంఘాల మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించుటకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో స్వయం సహాయక సంఘాల మహిళల జీవన ప్రమాణాలు మేరుగుపర్చేలా, స్థిరమైన జీవనోపాధి కల్పించేలా ఏ ఏ శాఖల లో సబ్సిడీ యూనిట్స్ అమలు చేస్తున్నారో వారికి అవగాహన కల్పించి యూనిట్స్ ను వారికి అందచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో మొత్తం 45,297 స్వయం సహాయక సంఘాలు ఉండగా, 4,46,026 మంది సభ్యులు ఉన్నారని, వీరి జీవన ప్రమాణాలు మెరుగు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీరిలో గుర్తించబడిన పి4 కుటుంబాలకు ప్రాధ్యానత ఇస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచేలా యూనిట్ల స్థాపనకు పొదుపు సంఘాల సభ్యులలో అవగాహన కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో చేపట్టాలన్నారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖ, పట్టుశాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ మరియు ఫుడ్ ప్రోసెసింగ్ మొదలగు శాఖలు వారి వార్షిక సుస్థిర జీవనోపాధులు సంఘ సభ్యుల ద్వారా చేయుటకు సెర్ప్ తో సమన్వయము చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస రావు, జిల్లా సెరికల్చర్ అధికారి సంజయకుమార్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస రావు, ఎల్డిఎమ్ రమేష్ కుమార్,జిల్లా చేనేత జౌళి శాఖాధికారి,ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మాజీ ఎమ్మెల్యే అన్నా కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



అగ్ని న్యూస్, మార్కాపురం (జూలై 30): మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కు పార్టీ నాయకులు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆగష్టు 1 న అన్నా రాంబాబు పుట్టినరోజు కాగా,ఆయన అందుబాటులో ఉండని నేపథ్యంలో ముందస్తు వేడుకలు నిర్వహించారు. బుధవారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో రఘుపతి శివ నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో పియల్పీ యాదవ్,సిరాజ్, సలీం,నల్లబోతుల కొండయ్య,బట్టగిరి తిరుపతిరెడ్డి,నాగరాజ గౌడ్,పోరుమామిళ్ళ విజయలక్ష్మీ,మల్లిక,చెన్నలక్ష్మీ తదితరులున్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)